న్యాయవాద దంపతులపై దాడిని నిరసిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు

రంగారెడ్డి కోర్టులో న్యాయవాదుల నిరసన

ఆర్కేపురం, ఆగస్టు 8 : న్యాయవాదులు అమృతరావు, కవిత దంపతులపై జనగామ అర్బన్ పీఎస్‌లో సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐ తిరుపతి, ఇతర పోలీసు సిబ్బంది దాడిని నిరసిస్తూ గురువారం న్యాయవాద దంపతులకు మద్దతుగా ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు మాట్లాడుతూ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ పిలుపు మేరకు రెండు రోజుల పాటు విధులు బహిష్కరించి ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. నేడు డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు పిలుపునిచ్చారు. దాడి చేసిన పోలీసులపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సీఎం, హోంమంత్రి, లా మినిస్టర్, గవర్నర్‌కు వినతి పత్రాలు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, కృష్ణ, సైదులు, శేఖర్, హరికుమార్, ఎస్.ఎస్.రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నిజాం యూజీ విద్యార్థులకు న్యాయం చేయండి

మాజీ విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని కలిసిన నిజాం కాలేజీ యూజీ విద్యార్థినులు

బడంగ్‌పేట, ఆగస్టు 8: నిజాం కళాశాలలో విద్యార్థినుల కోసం గత ప్రభుత్వం నిర్మించిన హాస్టల్‌ను వంద శాతం యూజీ విద్యార్థినులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కళాశాల విద్యార్థులు మాజీ విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని గురువారం ఆమె నివాసంలో కలిశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం యూజీ విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన హాస్టల్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యూజీ విద్యార్థిలకు 50 శాతం, పీజీ విద్యార్థినులకు 50 శాతం కేటాయిస్తున్నారని ఆమెకు వివరించారు. దీంతో ఇబ్బంది అవుతుందన్నారు. పీజీ విద్యార్థినులకు హాస్టల్ ఉండగా, తమ కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హాస్టల్‌ను పీజీ విద్యార్థినులకు ఎలా కేటాయిస్తారన్నారు. అందుకు సబితా ఇంద్రారెడ్డి స్పందిస్తూ ప్రొఫెసర్ భీమ్ నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గతంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం హాస్టల్ కేటాయింపులు జరిపి యూజీ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

సర్వీస్ రోడ్డు పనులు తర్వాత..

ముందు ఫ్లైఓవర్ పనులు చేద్దాం

- ఫ్లై ఓవర్ దగ్గరకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లాఖాన్
- సర్వీసు రోడ్డు విషయంలో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చిస్తామన్న చైర్మన్

అంబర్‌పేట, ఆగస్టు 8: అంబర్‌పేట ఛే నంబర్ ఫ్లై ఓవర్‌కు సంబంధించి గోల్నాక మసీదు-ఏ-మహ్మద్ ఇస్మాయీల్ వద్ద సర్వీస్ రోడ్డు పనులను పక్కన పెట్టి ముందు ఫ్లైఓవర్ నిర్మాణం పనులు చేయండని వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లాఖాన్ సంబంధిత అధికారులకు చెప్పారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం..దాని పక్కన నిర్మించే సర్వీసు రోడ్డు వల్ల స్థానికంగా ఉన్న మసీదు, అక్కడ ఉన్న గ్రేవ్ యార్డుకు నష్టం వాటిల్లుతుందనే పుకార్లు షికార్లు చేయడం, అక్కడ కొందరు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ఆపేయడంతో విషయాన్ని తెలుసుకున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ గురువారం ఇక్కడకు వచ్చారు. దీంతో ఆర్ అండ్ బీ, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు కూడా వచ్చారు. మసీదుకు సంబంధించి అఫ్జల్, సల్వా గార్డెన్‌కు సంబంధించి మున్వర్‌లు విషయాన్ని వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు తెలిపారు. అదే విధంగా సర్వీసు రోడ్డు నిర్మాణానికి అడ్డుగా వస్తున్న గ్రేవ్ యార్డుపై నుంచి చిన్న ర్యాంపు వంటిది ఏర్పాటు చేయాలని కోర్టు తీర్పును కూడా ఆయన దృష్టికి తెచ్చారు. అన్ని విషయాలు తెలుసుకున్న అజ్మతుల్లాఖాన్ ముందు ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులకు చెప్పారు. సర్వీసు రోడ్డుతో వస్తున్న ఇబ్బందులను తర్వాత చర్చిద్దామన్నారు. దానికి ఉన్నత స్థాయిలో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుందామని తెలిపారు. మసీదు, గ్రేవ్ యార్డుకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్మాణం జరుగుతుందని, పనులు ఏవీ కూడా ఆపొద్దని పేర్కొన్నారు.

గోల్నాకలోని మసీదు ప్రాంతాన్ని సందర్శించిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లాఖాన్

ఓపెన్ టెక్స్ కార్యాలయంలో హోప్ ఇన్ ఏ కప్ కేఫ్‌ను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

ఎల్జీబీటీ కమ్యూనిటీకి అండగా.. హోప్ ఇన్ ఏ కప్ కేఫ్

కొండాపూర్, ఆగస్టు 8: ఎల్జీబీటీ కమ్యూనిటీకి మద్దతుగా ఓపెన్ టెక్స్ నిలుస్తుందని ఈక్విటీ, డైవర్సిటీ, ఇన్‌క్లూజన్, ఓపెన్ టెక్స్ వైస్ ప్రెసిడెంట్ వైవోన్ థామ్సన్ అన్నారు. హైటెక్ సిటీ రహేజా మైండ్‌స్పేస్ ఐటీ కారిడార్‌లోని ఓపెన్ టెక్స్ కార్యాలయంలో ఎల్జీబీటీ కమ్యూనిటీకి మద్దతుగా, వారికి చేయూతనిచ్చే దిశగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా నిర్మాణ్ ఆర్గనైజేషన్ భాగస్వామ్యంతో 'హోప్ ఇన్ ఏ కప్' కేఫ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైవోన్ థామ్సన్ మాట్లాడుతూ.., కేఫ్ ఏర్పాటుకు స్థలంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. రూ.25 లక్షల వ్యయంతో కేఫ్‌ను ఏర్పాటు చేసినట్లు, దీని ద్వారా వచ్చే ఆదాయం ఎల్జీబీటీ కమ్యూనిటీలోని అట్టడుగు, తక్కువ ప్రాధాన్యత ఉన్న వారి బాగోగులకు వినియోగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాకుడు, ప్రెసిడెంట్ మయూర్ పట్నాల, ఓపెన్ టెక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ నాగ్‌పాల్, సంగీత పాల్గొన్నారు.

యూజీ విద్యార్థినుల నిరసనకు తాత్కాలిక బ్రేక్

సుల్తాన్ బజార్, ఆగస్టు 8: నిజాం కళాశాలలోని గర్ల్స్ హాస్టల్‌ను పూర్తి స్థాయిలో యూజీ విద్యార్థినులకే కేటాయించాలని చేపడుతున్న నిరసనలను విద్యార్థినులు తాత్కాలికంగా నిలిపివేశామని యూజీ విద్యార్థినులు స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆరో రోజు కళాశాల యూజీ విద్యార్థులు చింత చెట్టు వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ విన్నూత్న రీతిలో వంటా వార్పు చేపట్టి నిరసనలు తెలిపారు. నిరసనలు ఐదో రోజుకు చేరాయి. యూజీ విద్యార్థినులకు పూర్తి స్థాయిలో హాస్టల్ వసతి కేటాయించేంత వరకు తమ పోరాటం ఆగదని విద్యార్థులు, విద్యార్థినులు చింత చెట్టు వద్ద భీష్మించారు. విద్యార్థినులు చేపడుతున్న నిరసన ప్రాంతాన్ని ఎంఎల్‌సీ బల్మూరి వెంకట్ సందర్శించి ఈ ఏడాది సెప్టెంబర్‌లో పీజీ విద్యార్థినుల అకాడమిక్ ఇయర్ పూర్తవుతుందని తదనంతరం 100 శాతం యూజీలకే హాస్టల్ కేటాయిస్తామని ఆయన యూజీ విద్యార్థినులకు సముదాయించారు. ఈ విషయమై మూడు రోజుల్లో అధికారికంగా సర్క్యులర్ జారీ చేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా పీజీ విద్యార్థినులు తమకు న్యాయం చేయాలని ఎంఎల్‌సీని కోరారు. గర్ల్స్ హాస్టల్‌ను డిగ్రీ విద్యార్థినులకే కేటాయిస్తే తాము ఓయూ నుంచి రావలసి రావడంతో పాటు ట్రాఫిక్‌లో బస్సులలో సమయానికి కళాశాలకు చేరుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్‌సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఓయూ వీసీతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

ఆదివాసీ గూడేలు అభివృద్ధి చెందాలి

బీఆర్ఏఓయూలో నిర్వహించిన సదస్సును ప్రారంభించిన మంత్రి సీతక్క

సిటీబ్యూరో, ఆగస్టు 8(నమస్తే తెలంగాణ): సమాజంలో ఎంతో వెనుకబడి ఉన్న గిరిజనులు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్టు అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు 'గిరిజన జీవనోపాధి పద్ధతులు- సాధికారత సాధనలో సమస్యలు వ్యూహాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను స్వయంగా ఆదివాసీ ప్రాంతం నుంచి వచ్చానని, జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, ఓపెన్ వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధారాణి, ప్రొఫెసర్లు గుంటి రవీందర్, వడ్డాణం శ్రీనివాస్, లక్ష్మి, డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు

చిక్కడపల్లి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రతిభకు నిలయాలుగా ఉన్నాయన్నారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, మోటివేషన్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర రావు, బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య పాల్గొన్నారు.

ఇక ఇంటి వద్ద నుంచే.. శాంపిల్ కలెక్షన్

అందుబాటులోకి 'స్టార్' కొత్త సేవలు

సిటీబ్యూరో, ఆగస్టు 8(నమస్తే తెలంగాణ): శాంపిల్ కలెక్షన్ కోసం దవాఖానకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇక నుంచి సిబ్బంది వివిధ రకాల వైద్య పరీక్షలకు సంబంధించిన శాంపిల్స్‌ను రోగుల ఇళ్ల వద్దకే వచ్చి సేకరించనున్నారు. ఈ కొత్త సేవలను బంజారాహిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో గురువారం ప్రారంభించారు. బంజారాహిల్స్, నానక్‌రామ్‌గూడ యూనిట్ల పరిధిలో ఈ హోమ్ శాంపిల్స్ కలెక్షన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని దవాఖాన వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా కార్డియో థొరాసిక్ సర్జరీ సీనియర్ కన్సల్టెంట్ డా.లోకేశ్వర్ రావు సజ్జ, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డా.నీలం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలకు అవసరమైన నమూనాలను సేకరించే సేవలు ప్రారంభించడం సంతోషకరమన్నారు. కార్డియాక్ సర్జరీ చేయించుకున్న రోగులు తరచు హోమ్ శాంపిల్ కలెక్షన్ గురించే అడిగేవారని, ఇప్పుడు ఈ సేవలు అందుబాటులోకి రావడంతో స్టార్ సేవలు వారి ఇండ్ల వద్దనే అందనున్నట్లు తెలిపారు. హోమ్ శాంపిల్ కలెక్షన్ వల్ల ప్రధానంగా వృద్ధాప్యంలో ఉన్న రోగులు, నడవలేని స్థితిలో ఉన్న రోగులు, శస్త్ర చికిత్సలు చేయించుకున్న రోగులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

నాణ్యమైన వైద్యసేవలందించాలి

వనస్థలిపురం, ఆగస్టు 8 : ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టినా చొంగ్తు అన్నారు. గురువారం కలెక్టర్ శశాంకతో కలిసి వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి తగిన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌వో డాక్టర్ రాజు యాదవ టీఎస్ఎంఐడీసీ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

రిటైల్ డిపాజిట్‌పై అవగాహనకు వాకథాన్

సిటీబ్యూరో, ఆగస్టు 8(నమస్తే తెలంగాణ): రిటైల్ డిపాజిట్ క్యాంపెయిన్‌లో భాగంగా ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం ఇందిరా పార్కు వద్ద అవగాహన వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌ను బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రావు, ఎఫ్‌జీఎం జి.రాజేశ్వర్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఎస్.శ్రీనివాస రావుతో కలిసి ప్రారంభించారు. ఈ వాక్ అంబేద్కర్ విగ్రహం, ఐమ్యాక్స్ రోడ్డు మీదుగా సాగింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధాం 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 - కార్తీకంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 - రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/-. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/-మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

PLOT FOR SALE

★Farm Plot at Kolanupaka Yadadri for 3,499/- per Sq.yrd. with Agarwood Plantation, High Return of 40 Lakhs on Plantation. Site visit: 9515109111. NT-332606

★Plot for Sale: 200 Sq.yds., Near Gungal, Yacharam, Ibrahimpatnam. Ph: 8096271424. NT-03347

★శ్రావణ మాసంలో కొమురవెల్లి చేర్యాలకు దగ్గరలో & గంధమలలో తక్కువ ధరలో గుంట భూమి రిజిస్ట్రేషన్ చేసుకోండి, తులం బంగారపు ఆభరణం బహుమతిగా తీసుకోండి. సంప్ర: 8919302962 / 7702925337. NT-339544

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

CHANGE OF NAME

★I, SAVAKALA SRINIVAS YADAV, My Wife Passport bearing No: L7892905 Names are wrongly mentioned SAVAKALA MAHALAXSHMI, W/o. Srinivas Savakala. But, correct Names are SAVAKALA MAHALAKSHMI, W/o. Savakala Srinivas Yadav, Plot No. 212, H.No. 11-13-1213, Road No. 2, Vasavi Colony, Saroornagar, Hyderabad-500 035, Telangana. NT-332570

★I, GANJI REKHA VENKAT, W/o. Ganji Venkata Mallikarjun. My Name previously called REKHA ALE, R/o. H.No. 1-95/2, P.No. 36, Nagarjuna Colony, Ragannaguda, Turkayamjal, Ibrahimpatnam (M), K.V. Ranga Reddy Dist.-501 510, T.S. After Marriage My Name Changed as GANJI REKHA VENKAT. NT-336656

★I, TEEGALA NAVEEN, S/o. T.Anjaiah, R/o. H.No. 12-1-871/C/145, Sy.No. 58, Fathulaguda, Jaipuri Colony, Nagole, Hyd-68, hereby inform that My Son/Ward Name is mentioned in his Aadhar Card as TEEGALA MANIDEEP. Now we are intending to Change his Name as TEEGALA GOWTHAM. NT-326215

★I, KANIKA VARMA SATYANARAIN, D/o. Satyanarain Birjichand Varma, W/o. Upendra Amanchi Kumar, R/o. Flat No. A-1801, Platinum Tower, PBEL City, Peerancheru, Hydershakote, K.V. Rangareddy-500 091, Telangana State, Changed My Name as KANIKA VARMA. NT-325785

★I, RAJNI KAPOOR alias RAJNI TANDON, D/o. Tilak Raj Tandon, W/o. Vikas Kumar, R/o. Flat No. D-1506, 7 Hills PWS Apartments, Narsingi, Manikonda, KV Rangareddy, Telangana-500 089. Changed My Name to RAJNI KAPOOR. NT-332571

CHANGE OF NAME

★I, VASAMSETTY KRISHNA PREETHI, R/o. Flat 302, Plot 7, Raj Nivas, Chhatrapathi Shivaji Road, Kakatiya Hills, Pragathi Nagar, Nizampet, Hyderabad-500 090. Changed My Name to GEDDADA KRISHNA PREETHI. NT-336656

★I, ENDRAKANTI LAXMAIAH, S/o. Endrakanti Buchaian, R/o. 15-21-99/1, Balaji Nagar, Kukatpally, Medchal-Malkajgiri, Telangana-500 072 have Changed My Name to ENDRAKANTI LAXMAN GOUD for all future purposes. NT-332508

★I, A BHARGAVI, W/o. Naresh Anjaiyya Saula, R/o. FNo. 211, Shree Nilayam, Block-1, Phase-3, Janapriya Shelters, Doveton Bazar, Bolaram, Sec-bad-500 010, T.G., have Changed My Name to BHARGAVI NARESH SAULA for all future purposes. NT-332615

LOST

★నేను ఇందిరా అగర్వాల్, W/o. ప్రమోద్ కుమార్ అగర్వాల్, షాప్ నెంబర్ A-104, మయూర్ కుశాల్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ యజమాని. నేను నా ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్: 3829/1985, Dt: 26-06-1985 పేర్కొన్న దానిని తీసుకువెళుతున్నప్పుడు పోగొట్టుకున్నాను. ఎవరైనా వ్యక్తి/లు పైన చెప్పిన పత్రం కనుగొనబడితే, పై చిరునామాలో దానిని నాకు తిరిగి ఇవ్వవలసిందిగా హృదయపూర్వక అభ్యర్థన. 9849311563. NT-332614

★I, NEELIMA GULLAPALLI, D/o. Bhavani Gullapalli, R/o. 115A, Journalist Colony, Jubilee Hills, Hyderabad, Telangana-500 033. Lost My Original Passport No. Z2130060, while travelling from Narsingi to Kokapet. If anyone found, please Call: 9392082932. NT-332614

★I, AJAY KUMAR AGARWAL, S/o. Anand Kumar Agarwal, R/o. H.No. 10-5-19/21, Flat No. 107, Major Residency, Ahmed Nagar, Masab Tank, Hyd.-500 028 have Lost My Registration Document bearing No. 7220/2007, SRO Champapet of our Trust. Anybody found, please Contact: 9515237979. NT-339545

★I, SITARAMA SHARMA, S/o. Ganga Sharan Sharma, R/o. Flat No. 202, Plot No. 135/1, Saraswathi Residency, Motinagar, Hyderabad, T.G. I Lost My Original Link Documents bearing Nos. 2600/2009 SRO Kukatpally (1511), 6580/2004, SRO Kukatpally (1511) & 3331/2009 SRO Kukatpally (1511), while travelling from Erragadda to Mothinagar on 05-07-2024. If anybody found, pls. Cont: 9849316371. NT-326214

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #6-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

पंजाब नैशनल बैंक punjab national bank

Sastra Division, 3rd Floor, East Wing, Plot No. 4, Sec. 10, Dwarka, New Delhi.

Date: 10.07.2024

ORDER OF THE COMMITTEE FOR IDENTIFICATION OF WILFUL DEFAULTERS PASSED IN PROCEEDINGS CONDUCTED AT SYNDICATE ROOM, HEAD OFFICE ON 06.06.2024.

M/s Archana Mines Pvt. Ltd. (Rs. 21.37 crore)
CS: Secunderabad/ ZS: Hyderabad
Date of NPA: 29.10.2019

In terms of RBI Master Circular no. DBR. No. CID.BC.22/20.16.003/2015-16 dated July 01, 2015, a meeting of the Committee for Identification of Wilful Defaulters of the bank was held on 09.02.2024. The Identification Committee conclude that event of Wilful default in the Borrower's account(s) had occurred and gave its approval for issuance of show cause notice for identifying the following persons as wilful defaulters:

1. M/s Archana Mines Pvt. Ltd.
2. Shri Ganta Narahari (Promoter Director/Guarantor)
3. Shri Gopala Krishna Kuruba (Additional Director)
4. Shri Kamisetty Subramanyam (Director / Guarantor)

Accordingly, Show Cause notice of 15 days was issued on 06.03.2024 to the above Borrower and Director/Guarantor i.e. **M/s Archana Mines Pvt. Ltd., Shri Ganta Narahari, Shri Gopala Krishna Kuruba** and **Shri Kamisetty Subramanyam** who were involved in the events of default. They were informed, if they so desire, they can make a representation to the Bank within 15 days from the receipt of notice, as to why they be not classified as wilful defaulters. In spite of service of the said show cause notice(s), no reply/represntation was made by the Borrowers and Guarantor

The Identification Committee in its meeting held on 06.06.2024, after due consideration of the facts on record observed that the borrower defaulted in payment/repayment obligations to the bank and were involved in the event of default, are fit to be identified as wilful defaulters on the following ground specified in above mentioned Master Circular of RBI:

Capacity to Pay

1) As per the ABS-2018 and provisional BS-2019 net profit of the Company has increased to Rs. 515.72 Lacs.
2) Current Account was maintained with BoB and large no. of transactions were made through the said account to the tune of Rs. 1722.00 Lacs in the period from 01.04.2018 to 31.05.2019.
3) Net worth of the Shri Ganta Naraharai (Managing/Promoter Director) was increased in the same period (Net Means of Sh. Gopala Krishna Kuruba & Sh. Kamisetty Subramanyam is not available).

Diversion of Funds:

1) As per the provisional BS certified by the Chartered Accountants dt-07.06.2019 there are sundry debtors to the tune of Rs. 1865.52 lacs and stocks were to the tune of Rs. 116.35 Lacs, but sale proceeds were not routed through the account. Further, the value of stock as on date is considered as NIL since borrower failed to co-operate as per Stock/Receivables verification report by Rao & Babu Associates Chartered Accountant NSV Prakash Rao on 14.02.2020.
2) Current Account was maintained with BoB and large no. of transactions were made to the tune of Rs. 1722.00 Lac in the period from 01.04.2018 to 31.05.2019.
3) Borrower has not cooperated in preparing stock/ Stock Audit Report- Stock/Receivables certification report by Rao & Babu Associates Chartered Accountant NSV Prakash Rao.

Siphoning of Funds:

1) As per the provisional BS certified by the Chartered Accountants dt. 07.06.2019 there are sundry debtors to the tune of Rs. 1865.52 Lacs and stocks were to the tune of Rs. 1167.35 Lacs, but sale proceeds were not routed through the account.
2) Current Account was maintained with BoB and large no. of transactions were made to the tune of Rs. 1722.00 Lacs in the period from 01.04.2018 to 31.05.2019.
3) Borrower has not cooperated in preparing Stock/ Stock Audit Report- Stock/Receivables certification report by Rao & Babu Associates Chartered Accountant NSV Prakash Rao.

Unauthorised Disposal/Removal of Charged Assets:

1) The sale deeds of the mortgaged properties pertaining to 3.00 Acre & 2.00 Acre (mentioned as 1 & 2 at Collateral Securities) executed by impersonator Mr. Agamaiah S/o Babburi Chandraiah, posing himself as Babburi Chandraiah (owner/landlord) who had already expired on 12.12.2006. Moreover, means and bounds were not identified, boundaries were not demarcated for the securities because of which symbolic possession was also not taken.
2) Machinery purchased by disbursement of Term Loan disbursements is not available at quarry site and most of the quarries were water logged.
3) Borrower has not cooperated in preparing Stock Audit Report Stock/Receivables verification report by Rao & Babu Associates Chartered Accountant NSV Prakash Rao on 14.02.2020.

ORDER OF THE REVIEW COMMITTEE FOR DECLARATION OF WILFUL DEFAULTERS:

The Identification Committee, headed by the Executive Director and consisting of other members i.e. Chief General Managers and Dy. General Manager of the Bank found that the charges against the Borrowers and Guarantor stand proved for the reasons and facts stated above and no representation/reply whatsoever was received from the said person(s) rebutting the charges.

Therefore, the said Committee recorded the fact of wilful default committed by the above persons mentioned at serial nos. 1 to 4 and identified them as "Wilful Defaulters", for the cogent reasons mentioned above. However, the Committee members have directed that the borrowers and Guarantor are free to make a written representation against the order of identification Committee, within a period of 15 days from the date of receipt of this order to the Review Committee headed by the MD & CEO of the Bank at the following address: Punjab National Bank, SASTRA Division, Corporate Office, 3rd Floor, Plot No.4, Sector 10, Dwarka, New Delhi, PIN: 110075.

The undersigned is the member of the- Identification Committee constituted in consonance with the RBI directives and the Identification Committee has authorized the undersigned to send this **ORDER OF THE COMMITTEE FOR IDENTIFICATION OF WILFUL DEFAULTERS** under his signature.

Sd/- (Rakesh Grover)
Member of Identification Committee

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ